క్లుప్తంగా

డీఎస్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా సమ్మయ్య



వర్ధన్నపేట : వర్ధన్నపేటకు చెందిన కంజర్ల సమ్మయ్యను దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డీఎస్ఎస్ఎస్) రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు పట్టణ అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా పని చేసిన క్రమంలో రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో సమ్మయ్య మాట్లాడారు. దళిత నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న క్రమంలో తన సేవలను గుర్తించి పదవి కట్టబెట్టారని చెప్పారు. తనపై బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. నిరుద్యోగ దళితులకు అందుబాటులో ఉండి ఉద్యమాలు నిర్మించనున్నట్లు వివరించారు.

తాపీ సంఘం అధ్యక్షుడిగా పైడయ్య



నర్సంపేట : పట్టణంలో భవన నిర్మాణ తాపీ వర్కర్ కార్మిక సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా సామల స్వామి, అక్క నరేందర్ వ్యవహరించారు. అధ్యక్ష పదవికి కాటబోయిన సాంబయ్య, జినుకల సారంగం, రుద్రారపు పైడయ్య పోటీపడ్డారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించగా 573 మంది కార్మికుటు ఓటు హక్కు కలిగి ఉండగా 264 ఓట్లు పోలయ్యాయి. కాటబోయిన సాంబయ్యకు 8, జినుకల సారంగంకు 47, రుద్రారపు పైడయ్యకు 206, రెండు ఓట్లు న్యూట్రల్‌గా గుర్తించారు. పైడయ్యకు 206 ఓట్లు లభించడంతో ఎన్నికల అధికారులు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది సామల స్వామి, లక్క నరేందర్, శ్రీనివాస్, పి.రాజేందర్, సీహెచ్.యాకయ్య, కొండి మల్లయ్య, చిమ్మని స్వామి, దేవండ్ల రాంబాబు, నేలకంటి కుమారస్వామి, అనంతగిరి రవి, గోనె యువరాజు, కొల్లూరి లక్ష్మినారాయణ, ఓదెల చంద్రయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా..



రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఈదులకంటి రవీందర్‌రెడ్డిని నియమించినట్లు పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడారు. తనను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి పాటుపడడంతోపాటు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని చెప్పారు.

ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా..



వర్ధన్నపేట : మండలంలోని దివిటిపల్లి గ్రామానికి చెందిన కందికసి ఎల్లస్వామిని కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో ఎల్లస్వామి మాట్లాడారు. తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు పదవి ఇచ్చారని చెప్పారు. తనపై బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. దళిత పేదల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి పాటు పడతానని చెప్పారు. తన నియామకానికి సహకరించారంటూ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్యే నాగరాజు, సీనియర్ నేత ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

'మండల అధికారులకు బదిలీలు ఉండవా'



పర్వతగిరి : మండల అధికారులకు బదిలీలు ఉండవా? అని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ) జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో పని చేస్తున్న కొందరు అధికారులు ఐదేళ్లు గడచినా బదిలీ కాకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిల్లాల ఉన్నతాధికారులను బదిలీ చేసిన క్రమంలో మండల అధికారులను సైతం బదిలీ చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు జరిగిన సోషల్ ఆడిట్‌పై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ నాయకులు కట్ట వీరభద్రయ్య, దుబ్బర సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం



వర్ధన్నపేట : మాట్లాడుతున్న సదానందం



రాయపర్తి : మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్



ఖానాపురం : మాట్లాడుతున్న చరణ్‌సింగ్



పర్వతగిరి : మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

వర్ధన్నపేట: పదో తరగతిలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా నిపుణులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇవ్వనున్నట్లు మండల నోడల్ అధికారి రాపాక సదానందం తెలిపారు. ఉమ్మడి పరీక్షల విభాగం ఆధ్వర్యంలో స్థానిక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని వర్ధన్నపేట, రామవరం, ల్యాబర్తి, దమ్మన్నపేట హైస్కూళ్ల విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో సదానందం మాట్లాడారు. చురుకైన పిల్లలకు నూరు శాతం, మధ్యస్థ విద్యార్థులకు జీపీఏ పెంచడం, టీచర్స్ సహాయ విద్యార్థులను కనీసం పాస్ కావడం ఎలా అనే అంశాలను లక్ష్యంగా చేసుకుని విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్పీలు ప్రభ, రాజు, వంశీమోహన్, మనుజేందర్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని రాయపర్తి, మైలారం గ్రామాల్లోని ప్రభుత్వ హైస్కూళ్లలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ సుజన్‌తేజ మాట్లాడారు. విద్యార్థులకు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఆర్పీలు అనురాధ, మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎన్ఓ చరణ్‌సింగ్ మాట్లాడారు. విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆరీఫ్ హుస్సేన్, చంద్రమౌళి, మహ్మద్ రఫీ, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని కొంకపాక హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ చదువుల సత్యనారాయణ, నోడల్ అధికారి లింగారెడ్డి, హెచ్ఎం భిక్షపతి మాట్లాడారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్పీ భాస్కర్, కృష్ణమూర్తి, శాంతికిరణ్, ఆనంద్ మోహన్, మజర్, రమేశ్, మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారులు వీరే..

రాయపర్తి : మండలంలోని 39 గ్రామాలకు ప్రత్యేకాధికారులను కేటాయించినట్లు ఎంపీడీఓ గుగులోతు కిషన్‌నాయక్ తెలిపారు. కాట్రపల్లి, పోతిరెడ్డిపల్లికి శ్రీప్రియ, మొరిపిరాల, ఆర్అండ్ఆర్‌కాలనీ (శివరామపురం)లకు సుస్మితాసేన్, బాల్‌నాయక్ తండా, సన్నూరుకు శివప్రసాద్, మహబూబ్‌నగర్, పెర్కవేడుకు కిరణ్‌కుమార్, జయరాంతండా, వెంకటేశ్వరపల్లికి నర్సింహారావు, కిష్టాపురం, పన్యానాయక్‌తండా, వాంకుడోతుతండాకు శృతి, బాలాజీతండా, కొండాపురం, ఊకల్ గ్రామాలకు పశువైద్యాధికారి సోమశేఖర్, గట్టికల్, పానీష్తండాకు డిప్యూటీ తహసీల్దార్ సూర్యనాయక్, బురహాన్‌పల్లి, జయరాంతండా(కె)కు శ్రీదేవి, దుబ్బతండా, జగన్నాథపల్లికి బాలదాసు, ఆరెగూడెం, కొలన్‌పల్లికి మల్సూర్, ఏకేతండా, బంధనపల్లి, కొత్తూరు గ్రామాలకు ఎంఈఓ నోముల రంగయ్య, గన్నారం, జేతురాంతండా, తిర్మలాయపల్లి గ్రామాలకు ఏఓ గుమ్మడి వీరభద్రం, ఎర్రకుంటతండా, కేశవాపురం, కొండూరులకు ఎంపీఓ తుల రామ్మోహన్, జింకురాంతండా, మైలారం, సూర్యతండా గ్రామాలకు ఎంపీడీఓ గుగులోతు కిషన్‌నాయక్, గణేశ్‌కుంటతండా, రాగన్నగూడెం, రాయపర్తి గ్రామాలకు తహసీల్దార్ శ్రీనివాస్‌లను నియమించినట్లు తెలిపారు.

సంగెం : మండలంలోని జీపీలకు ప్రత్యేకాధిరులను నియమించినట్లు ఎంపీడీఓ కాసర్ల రవీందర్ తెలిపారు. తహసీల్దార్ రాజ్‌కుమార్,-సంగెం, కుంటపల్లి, కాట్రపల్లి, ఎంపీడీఓ రవీందర్-గవిచర్ల, రామచంద్రాపూర్, షాపూర్, పీఆర్ ఏఈ రమేశ్‌కుమార్-మొండ్రాయి, గొల్లపల్లి, ముమ్మడివరం, ఏఓ-యాకయ్య లోహిత, పెద్దతండ, గుంటూరుపల్లి, ఐబీ ఏఈ హమీద్-నల్లబెల్లి, నార్లవాయి, బాలునాయక్ తండ, హార్టికల్చర్ ఆఫీసర్-బీకోజీనాయక్ తండ, ఎల్గూర్‌రంగంపేట, ఎల్గూర్‌స్టేషన్, ఐబీ ఏఈ రోహిణి-తిమ్మాపూర్, నర్సానగర్, గాంధీనగర్, ఐబీ ఏఈ సాయిరాజ్-చింతలపల్లి, కృష్ణానగర్, వంజరపల్లి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణు-పల్లారుగూడ, పోచమ్మతండ, వీఆర్ఎన్ తండ, ఎంపీఓ కొమురయ్య, కాపులకనిపర్తి, ఆశాలపల్లి, వెంకటాపూర్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్-తీగరాజుపల్లి, సోమ్లాతండ, కొత్తగూడెం గ్రామాలకు ప్రత్యేకాధికారులుగా నియమితులయ్యారని పేర్కొన్నారు.

పర్వతగిరి : మండలంలోని అనంతారం, గోపనపల్లి, కొంకపాక గ్రామాలకు ఇరిగేషన్ శాఖ డీఈ రాజు, అన్నారం షరీఫ్, పెద్దతండా, దూపతండా గ్రామాలకు ఎంపీఓ పాక శ్రీనివాస్, బూరుగుమల్ల, ముంజాలకుంటతండా, మంగ్యతండాకు ఆర్ అండ్ బీ ఏఈ రత్నశేఖర్, చింతనెక్కొండ, భట్టుతండాలకు తహసీల్దార్ వెంకటస్వామి, చౌటపల్లి, హట్యతండాలకు కోఆపరేటివ్ శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కీరూనాయక్, దౌలత్‌నగర్, ఇస్లావత్‌తండాలకు పీఆర్ ఏఈ బి.కవిత, ఏనుగల్, గుగులోతు తండా, తూర్పుతండాలకు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ టీవీఆర్ఆర్.ప్రశాంత్‌కుమార్, జమాల్‌పురం, సోమారం, గోరుగుట్టతండాలకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జి.రాజేశ్, కల్లెడ, రావూరు, మోత్యతండాలకు గ్రిడ్ ఏఈ సాయిరాం, మల్యాతండా, మూడెత్తులతండా, శ్రీనగర్ ఇరిగేషన్ శాఖ ఏఈ ప్రశాంత్, పర్వతగిరి, ఏబీతండా, సీకెతండాలకు మండల అభివృద్ధి అధికారి సీహెచ్.సంతోష్‌కుమార్, రోళ్లకల్, వడ్లకొండ, నారాయణపురంలకు డిప్యూటి తహసీల్దార్ హారతి నియమితులయ్యారు.

బాధిత కుటుంబానికి రూ.1.77 లక్షల సాయం



చెన్నారావుపేట : ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు అందజేస్తున్న కంది గోపాల్‌రెడ్డి, తదితరులు

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరికి చెందిన కునుగుల వేణు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబానికి సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డితోపాటు ఆ స్కూల్ ఉపాధ్యాయులు, డ్రైవర్లు, నెక్కొండ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ప్రజలు గురువారం మొత్తం రూ.1.77 లక్షల సాయం అందజేశారు. వేణు సిద్ధార్థ స్కూల్‌లో డ్రైవర్‌గా పని చేసిన క్రమంలో ఆ విద్యాసంస్థల చైర్మన్ గోపాల్‌రెడ్డి రూ.60 వేలు, ఉపాధ్యాయులు, డ్రైవర్లు కలిసి రూ.60 వేలు అందజేశారు. అలాగే నెక్కొండ మండలంలోని నాగారం గ్రామస్తులు రూ.57 వేలు అందించారు. అందులో నుంచి రూ.1.50 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పత్రాలను బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పాశం మల్లికార్జున్, రాజు, బాదావత్ రమేశ్, రాఘవులు, టేకుల స్వామి, ప్రశాంత్, సునీల్, ముప్పిడి స్వామి, అనిల్ పాల్గొన్నారు.

ఖో–ఖో శిక్షణ శిబిరానికి..

గీసుకొండ : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో చేపట్టిన జిల్లాస్థాయి ఖో–ఖో శిక్షణ శిబిరానికి నిర్వహణ ఖర్చుల కోసం మునుగొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి రూ.45 వేల సాయం కోచ్‌కు గురువారం అందజేశారు. కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్, జిల్లా నాయకులు మాదాసి రాంబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు..

గీసుకొండ : మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మరుకాలి లింగారెడ్డికి అతడి తల్లి కొమురమ్మ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో మనుగొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, సామాజికవేత్త అల్లం బాలకిశోర్‌రెడ్డి గురువారం రూ.5 వేల సాయం అందజేశారు. అనంతరం లింగారెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, నాయకులు రుద్రప్రసాద్, సాయిలి ప్రభాకర్, మాదాసి రాంబాబు, స్వామి, ఈర్ల ప్రవీణ్, మోహన్‌రెడ్డి, రాజు, రాజయ్య, రాజయ్య, మధు పాల్గొన్నారు.

సబ్‌కోర్టు మంజూరు చేయాలి



వర్ధన్నపేట : పట్టణంలో సబ్ కోర్టు మంజూరు చేయించాలని కోరుతూ రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి తిరుపతికి స్థానిక ఎమ్మెల్యే నాగరాజు హైదరాబాద్‌లో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. తొలుత న్యాయ శాఖ కార్యదర్శికి పూలబొకే అందించారు. అనంతరం సమస్యను వివరించారు. ఎమ్మెల్యే వెంట సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు, నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, రుగ్వేద్‌రెడ్డి తదితరులున్నారు.

పనులను సమర్థవంతంగా నిర్వహించండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

నర్సంపేట రూరల్ : మండలంలోని గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆదేశించారు. మండలంలోని ముత్తోజిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి యుగేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ అక్బర్‌తో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సరీల్లో మొక్కల పెంపకం చేపట్టాలని, ఆసక్తి కలిగి జాబ్ కార్డు ఉన్న వారికి పనులు కల్పించాలని చెప్పారు. పనుల ఎంపిక, జాబ్ కార్డు కలిగిన వారికి పనుల కేటాయింపు, తదితరాల్లో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.

సర్పంచ్‌లకు ఘన సన్మానం



నర్సంపేట రూరల్ : సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



పర్వతగిరి : సీకేతండా సర్పంచ్‌ను..



రాయపర్తి : పెర్కవేడులో..



సంగెంలో..



గీసుకొండ : సర్పంచ్ మల్లారెడ్డిని..



నెక్కొండలో..



గీసుకొండ : అటెండర్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ

నర్సంపేట రూరల్ : మండలంలోని 27 గ్రామపంచాయతీల సర్పంచ్‌లను పదవీ విరమణ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మోతె కళావతి మాట్లాడారు. సర్పంచ్‌లుగా అందించిన సేవలను కొనియాడారు. అనంతరం సర్పంచ్‌లను శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోమాండ్ల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని చెరువుకొమ్ముతండా, ఇస్లావత్‌తండా గ్రామాల సర్పంచ్‌లుగా సేవలు అందించిన దేశీరాంనాయక్, రమేశ్‌నాయక్‌లతోపాటు పాలకవర్గాలను జిల్లా కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కృష్ణంరాజు, రమాదేవి, ఉపసర్పంచ్‌లు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు సర్పంచ్‌గా సేవలు అందించిన తారశ్రీ రాజబాబును గ్రామపంచాయతీ కార్యాలయంలో సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్‌నాయక్, కారోబార్ గారె ఉపేందర్, అమ్జద్‌పాషా, నిమ్మల కుమార్, నిమ్మల రాజు, మేరుగు యాకయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగెం: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ గుండేటి బాబు, ఉపసర్పంచ్ శరత్, వార్డు సభ్యులు సారయ్య, సుష్మ, కృష్ణ, సుజాత, మల్లికార్జున్, రేణుక, పద్మ, గంగాధర్, సమ్మయ్య, దయామణి, చంద్రశేఖర్, సునీత, పంచాయతీ కార్యదర్శి రవీందర్, పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, ఎంపీటీసీ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : మండలంలోని గంగదేవిపల్లి సర్పంచ్‌గా సేవలు అందించిన మల్లారెడ్డిని గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడారు. పదవీ విరమణ అనంతరం సైతం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని చెప్పారు.

నెక్కొండ: మండల కేంద్రంలోని పంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు సన్మానించారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డితోపాటు ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, వార్డు సభ్యులను గ్రామ ఈఓ సదానందం శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలే అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఈదునూరి కరిష్మా, తదితరులు పాల్గొన్నారు.

అటెండర్‌కు..

గీసుకొండ : మండల పరిషత్ కార్యాలయ అటెండర్ కొత్తపల్లి సమ్మయ్య దంపతులను ఉద్యోగ విరమణ సందర్భంగా ఎంపీపీ బీమగాని సౌజన్యతోపాటు మండల పరిషత్ కార్యాలయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. సమ్మయ్య విధి నిర్వహణలో సమర్థవంతంగా పని చేశాడని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరేశం, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీఓ అడెపు ప్రభాకర్, ఉద్యోగులు కమలాకర్, షాజహాన్, రవీందర్‌రెడ్డి, శోభ, ఏపీఓ చంద్రకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

నర్సంపేట : పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లోని సర్వే నంబర్ 111లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని కోరుతూ డీబీఆర్‌పి జిల్లా నాయకుడు రమేశ్ ఆధ్వర్యంలో బృందం తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. అనంతరం రమేశ్ మాట్లాడారు. ఆ భూమిలో 320 మంది ఇళ్లు లేని పేదలు గుడిసెలు వేసుకున్న అనంతరం జూలూరి అచ్చమ్మకు చెందిన భూమి అంటూ పోలీసులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది గుడిసెలు తొలగించి కేసులు పెట్టారని చెప్పారు. కార్యక్రమంలో డీబీఆర్‌పి నియోజకవర్గ నాయకుడు రాపర్తి జగన్నాథం, మండల ఇన్‌చార్జ్ వేల్పుల శ్రీనివాస్, రైతు నాయకుడు బాదావత్ సక్రు, మహిళా సంఘం నాయకురాలు అల్లం రాజక్క, కోమల, మాటేడి సాంబయ్య, కదిరి వెంకన్న, గణిపాక అశోక్, డీసీ బాబా, ఇమ్మడి బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డీఎంహెచ్ఓకు వినతి

గీసుకొండ : నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతూ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్ ఖన్నా అధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ వెంకటరమణకు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజేశ్ ఖన్నా మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16న తలపెట్టిన సమ్మె సందర్భంగా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సమ్మెలో అన్ని స్థాయిల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఈసీ మెంబర్ నూర సంపత్‌కుమార్, శ్యాంకుమార్, మురళీ, పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీ' నమోదుపై అవగాహన కల్పించాలని..

రాయపర్తి : పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరుగా నమోదుపై మండలంలోని యువతకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు డిప్యూటీ తహసీల్దార్ సూర్యనాయక్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా పూస మధు మాట్లాడారు. ఓటు నమోదు కోసం తహసీల్ వచ్చిన వారిని డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురమ్మంటున్నారని, తదితర సమస్యలను డీటీ దృష్టికి తీసుకెళ్లారు. ఫ్లెక్సీలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ అష్రఫ్ పాషా, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'నో ట్యాగ్ నో ఇన్సూరెన్స్'తో రైతు విలవిల



వర్ధన్నపేట : ప్రభుత్వ 'నో ట్యాగ్ నో ఇన్సూరెన్స్' పాలసీ కారణంగా ఓ రైతు విలవిలలాడుతున్న పరిస్థితి నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తొలిసారిగా ఇలాంటి ఘటన చోటు చేసుకుంది. రైతులను వేదనకు గురి చేస్తున్న ఈ ఘటనపై 'సాక్షి' కథనం..

మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన పాడి రైతు మండల రాజు ఓ ఆవును కొనుగోలు చేసి ఇన్సూరెన్స్ చేయించాడు. అనంతరం కొంత కాలానికి ట్యాగ్ ఊడిపోయి ఎక్కడో పడిపోయింది. ఈ క్రమంలో రైతు ట్యాగ్ కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు. కాగా ఆవు అనారోగ్యానికి గురి కావడంతో వైద్యులు, సిబ్బంది వైద్యం అందించారు. అయినా ఆవు పరిస్థితి విషమించి మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.70 వేల విలువ ఉంటుంది. ఇన్సూరెన్స్ కోసం బాధిత రైతు రాజు అధికారులను సంప్రదించాడు. ఆవుకు ట్యాగ్ లేకపోవడంతో అది మృతి చెందినా క్లెయిమ్ రాదని అధికారులు తెలిపారు. దీంతో రాజు రైతు లబోదిబోమంటున్నాడు.

పాలసీ మోసపూరితం..

'నో ట్యాగ్ నో పాలసీ' మోసపూరితంగా ఉందని గ్రామానికి చెందిన పాడి రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. నిరుపేద రైతు మండల రాజు ఆవును కొనుగోలు చేసిన సమయంలోనే ఇన్సూరెన్స్ చేయించగా ట్యాగ్ వేశారని గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. మేత కోసం వెళ్లిన ఆవుకున్న ట్యాగ్ ఊడిపోతే ఇన్సూరెన్స్ ఇవ్వకపోవడం ఏంటని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ట్యాగ్ పోగా రైతు మళ్లీ దరఖాస్తు చేయగా అవు అనారోగ్యంతో మృతి చెందిన క్రమంలో అధికారులు స్పందించి బాధిత రైతుకు ఇన్సూరెన్స్ ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

ట్యాగ్ లేకపోతే క్లెయిమ్ కాదు

'నో ట్యాగ్ నో ఇన్సూరెన్స్' పాలసీ అమలులో ఉంది. ట్యాగ్ ఊడిపోయిన క్రమంలో సంబంధిత ఆవుకు మళ్లీ వీలైనంత త్వరలోనే ట్యాగ్ వేయించాల్సింది. ఇన్సూరెన్స్ ఉన్నప్పటికీ ఆవు చనిపోయిన సమయంలో ట్యాగ్ లేదు. ఈ క్రమంలో ప్రభుత్వ, పాలసీ నిబంధనల మేరకు బాధిత రైతుకు ఇన్సూరెన్స్ ఉన్నా క్లెయిమ్ కాదు.

-డాక్టర్ రాజేందర్, పశు వైద్యాధికారి

పరిహారం ఇప్పించాలి

ఆవు కొనుగోలు సమయంలోనే ఇన్సూరెన్స్ చేయించా. ఆవు మేతకు వెళ్లిన సమయంలో ట్యాగ్ ఊడిపోయింది. వెంటనే అధికారులకు దరఖాస్తు చేశా. మళ్లీ ట్యాగ్ వచ్చేలోగానే ఆవు అనారోగ్యంతో మృతి చెందింది. ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలి.

-మండల రాజు, పాడి రైతు, దమ్మన్నపేట

భారతీయ నాటక కళాసమితిపై సంచిక

వర్ధన్నపేట : పట్టణంలోని భారతీయ నాటక కళాసమితి 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కవులు, కళాకారులు, రచయితలు, ప్రముఖుల అభిప్రాయాలతో ప్రత్యేక సంచికను ప్రచురించనున్నట్లు ఆ కళాసమితి వ్యవస్థాపక సభ్యుడు పోశాల సూర్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాసమితి 1974లో ఏర్పాటైందని పేర్కొన్నారు. 50 ఏళ్లు పూర్తి చేసుకున్న క్రమంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 3 నుంచి 8వ తేదీ వరకు గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. కళాసమితితో అనుబంధం ఉన్న వ్యక్తుల నుంచి ఈనెల 10వ తేదీ వరకు అభిప్రాయాలు తీసుకుని ప్రత్యేక సంచిక ప్రచురిస్తామని తెలిపారు. కళాపోషకులు, కళాభిమానులు, కళాసమితితో అనుబంధమున్న వ్యక్తులు అభిప్రాయాలను మోడెం కుమారస్వామి వాట్సాప్ నంబరు 9963802154కు పంపించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

వర్ధన్నపేట : పట్టణంలోని డీసీ తండా శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి లయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణ పరిధిలోని డీసీతండాకు చెందిన ఆంగోతు రామచంద్రు తన ద్విచక్ర వాహనంపై వర్ధన్నపేట నుంచి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో జాతీయ రహదారిపై కుక్క అడ్డు రావడంతో వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో రామచంద్రుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆయన్ను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స చేసిన మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.